సంపుటి :02 సంచిక :269 పేజీలు :06

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people



## గ్రేటర్ లో డివిజన్లు పెంచాలి

- సచివాలయంలో సీఎంని కలిసిన ఎమ్మెల్యేలు
- వరంగల్ నగర అభివృద్ధికి విజ్ఞాపన
- కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మించాలని విజ్ఞప్తి
- ఎమ్మెల్యేల ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన సీఎం

2

శుక్రవారం 02, జనవరి 2026



## మనసు ముక్కలైంది!

- కేసీఆర్ స్వయంగా పిలిచినా బీఆర్ఎస్‌లోకి వెళ్లను
- పాలమూరు ప్యాకేజీని హరీష్ రావు అమ్ముకున్నారు..
- సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు మ్యాచ్‌ఫిక్సింగ్
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

5

## తల్లిదండ్రుల వాట్సాప్‌కు హాల్ టికెట్లు

తెలంగాణ ఇంటర్ బోర్డు వినూత్నమైన నిర్ణయం

4



# ఈస్ట్ పాలిటిక్స్.. బ్లాస్ట్

- ఇటీవల ఒక ఏసీపీ సహా ముగ్గురు పోలీస్ అధికారులపై డీజీపీ వేటు

వరంగల్ పోలీసులు మురళికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సారయ్య అభ్యంతరాలు

### ఎమ్మెల్సీ సారయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మధ్య ఆధిపత్యపోరు

- తాజాగా మరోసారి డీజీపీని కలిసి మరో ఫిర్యాదు అందజేసిన ఎమ్మెల్సీ
- ఖిలా వరంగల్ గొర్రెల దహనం కేసు తేల్చాలని డీజీపీకి విజ్ఞప్తి
- ఎమ్మెల్సీ గూటికి చేరిన కొండా అనుచరుడు నల్లగొండ రమేశ్
- తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్‌లో మారిన రాజకీయ సమీకరణాలు

2

రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజక వర్గ కాంగ్రెస్‌లో వేరు కుంపటి రాజకీయం జోరందుకున్నది. కొండా అనుచరుడు నల్లగొండ రమేశ్ తాజాగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గూటికి చేరడంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. ఈక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరుకున్నట్లు కనపడుతుంది. ప్రస్తుతం తూర్పు కాంగ్రెస్‌లో కొండా వర్సెస్ బస్వరాజు సారయ్య అన్నట్లుగా రాజకీయం మారింది. కొద్దినెలల కిత్రం పోచమ్మమైదాన్ సెంటర్‌లో డబ్బాల తొలగింపు వివాదంలో కొండా మురళి బాహాటంగానే సారయ్యపై సవాల్ చేశారు. కొండా దంపతులకు ఇన్నాళ్లూ ప్రధాన అనుచరుల్లో ఒకరిగా ఉన్న నల్లగొండ రమేష్ ఇప్పుడు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గూటికి చేరారు. పార్టీలో ఆయనతో కలిసి నడుస్తున్నారు. తాజాగా నియమితులైన వరంగల్ డీసీసీ అధ్యక్షుడు ఆయూబ్ కూడా బస్వరాజు సారయ్య వర్గంలో చేరిపోవడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు మరింత పెరిగింది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## మావోయిస్టు అగ్రనేత బర్సే దేవా లొంగుబాటు

- సరాసరి డీజీపీ శివధర్ రెడ్డి ఎదుటకు నేత

5

- హిడ్మా స్వగ్రామమే దేవా స్వగ్రామం కూడా..
- రేపు పూర్తి వివరాలు వెల్లడించనున్న డీజీపీ శివధర్‌రెడ్డి



## ఏసీబీ వలలో కొల్లూరు ఎస్సై

- ఓ కేసులో నిందితుడి పేరు తొలగించేందుకు లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- పక్కా స్కెచ్‌తో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ

2



# 'ఈస్ట్' పాలిటిక్స్.. బ్లాస్ట్

## ఎమ్మెల్సీ సారయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మధ్య ఆధిపత్యపోరు

- వరంగల్ పోలీసులు మురళికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సారయ్య అభ్యంతరాలు
- ఇటీవల ఒక ఏసీపీ సహా ముగ్గురు పోలీస్ అధికారులపై డీజీపీ వేటు
- తాజాగా మరోసారి డీజీపీని కలిసి మరో ఫిర్యాదు అందజేసిన ఎమ్మెల్సీ
- ఖిలా వరంగల్ గొర్రెల దహనం కేసు తేల్చాలని డీజీపీకి విజ్ఞప్తి
- ఎమ్మెల్సీ గూటికి చేరిన కొండా అనుచరుడు నల్లగొండ రమేశ్
- తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ లో మారిన రాజకీయ సమీకరణాలు

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్‌లో వేరు కుంపటి రాజకీయం జోరందుకున్నది. కొండా అనుచరుడు నల్లగొండ రమేశ్ తాజాగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గూటికి చేరడంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. ఈక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరుకున్నట్లు కనపడుతుంది. ప్రస్తుతం తూర్పు కాంగ్రెస్‌లో కొండా వర్సెస్ బస్వరాజు సారయ్య అన్నట్లుగా రాజకీయం మారింది. కొద్దినెలల క్రితం పోచమ్మమైదాన్ సెంటర్‌లో డబ్బాల తొలగింపు వివాదంలో కొండా మురళి బాహాటంగానే సారయ్య పై సవాల్ చేశారు. కొండా దంపతులకు ఇన్నాళ్లూ ప్రధాన అనుచరుల్లో ఒకరిగా ఉన్న నల్లగొండ రమేష్ ఇప్పుడు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గూటికి చేరారు. పార్టీలో ఆయనతో కలిసి నడుస్తున్నారు. తాజాగా నియమితులైన వరంగల్ డీసీసీ అధ్యక్షుడు ఆయుబ్ కూడా బస్వరాజు సారయ్య వర్గంలో చేరిపోవడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు మరింత పెరిగింది.

### - తీవ్రమైన అభ్యంతరాలు

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పోలీసుల తీరుపై ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కొన్నాళ్ల నుంచి తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తున్నారు. పోలీసులు కొండా మురళికి అనుకూలంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ ఆరోపిస్తున్నారు. కొండా మురళి ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు పనిచేస్తున్నారని పేర్కొంటూ ఆయన డీజీపీకి ఫిర్యాదు చేశారు. వరంగల్ తూర్పు పరిధిలోని మిల్స్ కాలనీ, ఇంతేజార్ గంజ్, మట్టెవాడ పోలీస్ స్టేషన్లలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఆయన తన ఫిర్యాదులో వివరించారు. అమాయక ప్రజలపై రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే కొండా దంపతుల ప్రధాన అనుచరుడిగా పేరున్న నల్లగొండ రమేశ్‌ను పక్కన పెట్టడంతో ఆయన వేరుకుంపటి పెట్టినట్లు తెలుస్తోంది. పార్టీలో సీనియర్ నాయకులు, కార్యకర్తలను ఏకం చేసి కొండా వ్యతిరేకవర్గం సమావేశం నిర్వహించింది. మంత్రి సురేఖ నియోజకవర్గంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆ వర్గం విమర్శలు చేస్తుంది. పార్టీలు మారి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుడికి ప్రాధాన్యం ఇవ్వటాన్ని తప్పు పడుతుండటం చర్చనీయాంశమైంది.

### - మున్ముందు ఇంకెన్నో

వరంగల్ తూర్పులో ప్రతీకార రాజకీయాలు మొదలయ్యాయని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని, తప్పుడు పనులు చేసే అధికారులకు శిక్ష తప్పదని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హెచ్చరిస్తున్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయం చేసే సంస్కృతికి స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. తన పాత వినతులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను వెంటనే వెల్లడించాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు. ఈ రాజకీయ ఆధిపత్య పోరు రానున్న రోజుల్లో మరెన్ని మలుపులు తిరుగుతుందోనని అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు.

### - గొర్రెల దహనం కేసుపై

ఖిల్లా వరంగల్ తొమ్మిది నెలల క్రితం జరిగిన గొర్రెల దహనం ఘటనపై పోలీసులు స్పందిస్తున్న తీరును ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తప్పుబడుతున్నారు. దుగ్గిరాల లక్ష్మణ్ కుటుంబానికి చెందిన సుమారు 300 గొర్రెలు సజీవ దహనమై తొమ్మిది నెలలు గడిచినా పోలీసులు నిందితులను పట్టుకోలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదైనప్పటికీ ఎలాంటి పురోగతి లేదని తెలిపారు. జీడబ్ల్యూఎంసీ కార్పొరేటర్లు గుండెటి నరేంద్ర కుమార్, మరుపల్ల రవి, సురేష్ కుమార్  జోషిపై కావాలనే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు అధికారుల ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతింటోందని వివరించారు. ఫిర్యాదుల నేపథ్యంలో కొందరు పోలీసు అధికారులపై ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయి. ఒకేసు విషయంలో అక్రమాలకు పాల్పడ్డారని ఏసీపీ నందిరాంనాయక్, సీఐ గోపి, ఎస్సై విఠల్  పై డీజీపీ శివధర్ రెడ్డి ఇటీవల సస్పెన్షన్ వేటు వేసిన సంగతి తెలిసిందే. కొద్ది నెలల క్రితం వరకు వీరిలో నందిరాంనాయక్ వరంగల్ ఏసీపీగా, గోపి మట్టెవాడ ఇన్ స్పెక్టర్, విఠల్ ఇక్కడ ఎస్ఐ గా పని చేసి బదిలీ అయిన తర్వాత సస్పెన్షన్ వేటపడింది. పాత కేసులను తవ్వి తీయడం ద్వారా ఈ పోలీస్ అధికారులపై వేటు పడేలా ప్రత్యర్థులు పట్టుబట్టారనేది ప్రచారంలో ఉంది. ఒక ఎస్సై పనిచేసిన మూడు స్టేషన్లలోనూ వరుసగా సస్పెండ్ కావడం చర్చకు దారి తీసింది.

# ఏసీబీ వలలో కొల్లూరు ఎస్సై

- ఓ కేసులో నిందితుడి పేరు తొలగించేందుకు లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- పక్కా స్కెచ్ తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ



అక్షరదర్బార్, సంగారెడ్డి: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం రమేష్ శుక్రవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఒక కేసులో నిందితుడి పేరును తొలగించేందుకు ఆయన లంచం డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారుడి నుంచి రూ.20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ ఛాంబర్‌లోనే ఈ నగదును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఎస్సై రమేష్ తొలుత రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గత నెల 17వ తేదీనే రూ.5 వేలు ముందస్తుగా తీసుకున్నారు. మిగిలిన మొత్తాన్ని తీసుకుంటుండగా అధికారులు మెరుపు దాడి చేసి అరెస్ట్ చేశారు. ఆయన్ని హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. ఈ కేసుపై తదుపరి విచారణ కొనసాగుతోంది.




# కలెక్టర్ సేవలకు కవితాత్మక సత్కారం

అక్షరదర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గుండాల నాగరాజు గురువారం ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ చేసిన సేవలను కవిత రూపంలో పొందుపరిచి, మెమొంటోగా రూపొందించి కలెక్టర్‌కు అందజేయడం విశేషంగా నిలిచింది. గతంలో నడికూడ తహసిల్దారుగా సేవలందించిన నాగరాజు, అక్కడ పేద విద్యార్థుల చదువుకు సహాయ సహకారాలు అందించి ప్రజాభిమానాన్ని పొందారు. సేవా భావంతో పాటు కవిత్వంపై ఉన్న అభిరుచిని కలెక్టర్ సేవల సత్కారానికి వినియోగించడంతో ఆయన ప్రతిభకు పలువురు అభినందనలు తెలిపారు. కలెక్టర్ సేవలను భావోద్వేగంగా ప్రతిబింబించిన ఈ కవిత అందరినీ ఆకట్టుకుంది.

# గ్రేటర్ లో డివిజన్లు పెంచాలి

- సచివాలయంలో సీఎంని కలిసిన ఎమ్మెల్యేలు
- వరంగల్ నగర అభివృద్ధికి విజ్ఞాపన
- కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మించాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన సీఎం



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ నగర అభివృద్ధి లక్ష్యంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి శుక్రవారం హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో నగర పురోగతికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో జనాభా, విస్తీర్ణం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 66 డివిజన్ల సంఖ్యను పెంచాలని వారు కోరారు. పాలనా సౌలభ్యం కోసం డివిజన్ల పునర్విభజన అత్యవసరమని ముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో స్పష్టం చేశారు. కాజీపేట ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం బస్ స్టేషన్ నిర్మాణానికి భూకేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. రైల్వే శాఖకు చెందిన భూమిని కేటాయించే విషయంలో ఇప్పటికే సర్వే పూర్తయిందని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వారు సీఎంను కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నగరంలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఆలయ మాడ వీధుల నిర్మాణం వేగంగా జరుగుతున్న తీరును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పనులు పూర్తయిన తర్వాత అమ్మవారి దర్శనం కోసం వరంగల్‌కు రావాలని ముఖ్యమంత్రిని వారు సాదరంగా ఆహ్వానించారు. వరంగల్ నగరం రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందుతోందని, దానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# 2 నెలల్లో..
# 100 ఫోన్ల రికవరీ

▪ మొబైల్ ఫోన్స్ రికవరీలో జిల్లాలో మొగుళ్ళపల్లిలో ప్రథమ స్థానం

అక్షర దర్బార్,మొగుళ్ళపల్లి: బాధితులు పోయాయనుకున్న రూ. లక్షల విలువైన 100ల చర వాణులను మొగుళ్ళపల్లి పోలీసులు కేవలం రెండు నెలల వ్యవధిలో అత్యధిక చరవాణిలా రికవరీ చేశారు. ఎందుకుగాను స్థానిక పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఎర్ర శ్రీనివాస్ గత జనవరి 26 సందర్భంగా అవార్డు సైతం ఉన్నతాధికారుల చేతులమీదుగా అందుకున్నారు. పోయాయనుకున్న ఫోన్లు తిరిగి లభించటంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక ఎస్సై బి అశోక్ కు కృతజ్ఞతలు తెలి పారు. నేటి రోజుల్లో ప్రతి వ్యక్తికి చర వాణి అత్యవసర వస్తువుగా మారిపో యిందని, అందులో బ్యాంకు ఖాతాతో పాటు సమస్త సమాచారం ఉంటుందన్నారు. అత్యంత జాగ్రత్తగా ఉంచుకోవా లని, రద్దీ ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని మొగుళ్ళపల్లి ఎస్సై బి అశోక్ సూచించారు. ఎవరైనా చరవాణి పోగొట్టుకుంటే సమీప పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలని లేదా https:///www.ceir.gov.in వివరాలను నమోదు చేయాలని సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో మొగుళ్ళపల్లి పోలీసులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ రిక్వైరీలో ప్రథమ స్థానంలో ఉండడం విశేషం.





## అంతిమయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అహ్మద్ పాష తండ్రి ఎం.డి. మైనొద్దీన్ గారు అనారోగ్యంతో నిన్న మృతి చెందారు. ఈ నేపథ్యంలో గురువారం నిర్వహించిన అంతిమయాత్రలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి పాల్గొని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గ్రామ సర్పంచ్ పులి రమేష్, ముచ్చింపుల్ల తండ సర్పంచ్ మచ్చిక రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషా బోయిన రాజు పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు గానే రాంబాబు, ఊరటి అమరేందర్, పెండ్యాల సుధాకర్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు సంఘీ సురేష్, వార్డు మెంబర్లు గుంపుల రాజు, గుంపుల శ్రీను, పోతారబోయిన మహేందర్, బావు ప్రశాంత్, బొల్లె నవీన్ తదితరులు హాజరయ్యారు.



## మృతురాలి కుటుంబానికి బీజేపీ నేతల పరామర్శ

అక్షర దర్బార్, చిట్యాల : మండలంలోని చల్లగరిగే గ్రామానికి చెందిన బీజేపీ ములుగు జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజుకుమార్, అడ్వకేట్ జగదీశ్వర్ తల్లి భాగ్యలక్ష్మి ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను క్రవారం ములుగు జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట బీజేపీ చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు సుద్దాల వెంకన్న, పాలకుర్తి ప్రశాంత్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, మాజీ మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, యువ మోర్చా జిల్లా నాయకుడు బండి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన భగవాన్ రెడ్డి



అక్షర దర్బార్, వెంకటాపూర్ : పంచాయతీ రాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. పంచాయతీరాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్‌గా నియామకమైన అనంతరం తొలిసారిగా కలెక్టర్‌ను కలవడంతో, కలెక్టర్ దివాకర టి.ఎస్. భగవాన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్‌తో పాటు నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్, మాదుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు




అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం ఎం.జె. పి. స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించబడింది. మొగుళ్లపల్లి ఎస్సై బి. అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, విద్యార్థులను ఉద్దేశించి ఫ్రాడ్ కాల్స్, మోసపూరిత పెట్టుబడులు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసపూరిత పిలుపుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. ఎస్సై బి. అశోక్, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930కు కాల్ చేయాలని, అలాగే NCRP వెబ్‌సైట్ www.cybercrime.gov.in ద్వారా సంబంధిత పోలీస్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, MJP స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్



అక్షర దర్బార్, కేసముద్రం : గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు గడప గడపకు అందాయని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ మహా సముద్రమని అందులోకి కార్యకర్తలు రావడం పోవడం సహజమన్నారు. ఎవరు పార్టీ మారిన రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నేటికీ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. రానున్న రోజులలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలెవరూ అధైర్యపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి, కమటం శ్రీను, రవీందర్ రెడ్డి, వీరు నాయక్,సర్పంచ్ సూరయ్య, మోడెం రవీందర్, ప్రభాకర్, సంజీవ, తారాసింగ్,శంకర్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు...

## గండ్ర బస్తీబాట

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జంగేడు ప్రాంతంలో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను శ్రద్ధగా విన్న గండ్ర వెంకట రమణా రెడ్డి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేసిన ఆయన, భవిష్యత్తులో కూడా భూపాలపల్లి అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.



## ఓసీల సింహగర్జనను విజయవంతం చేయాలి

–రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ నెల 11న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించనున్న ఓ.సి.ల సింహగర్జన భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



## చిట్యాల సర్పంచ్ కు సన్మానం

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య, నాలుగో వార్డు సభ్యుడు నవీన్ ను పద్మశాలి వీవర్స్ & వివర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గూట్ల తిరుపతి, కట్కూరు నరేందర్, ఈగ కోటి, దశరథం, రమేష్, సదానందం, మహేందర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, టైలర్ రాములు, నాగుల రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన సర్పంచ్



అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ శుక్రవారం స్థానిక ఎస్సై బొరగాల అశోక్, ఎంపీడీవో సురేందర్ గౌడ్, తహసీల్దార్ ఇతర ప్రభుత్వ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ ను అధికారులు అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన పరికిపండ్ల అశోక్

అక్షర దర్బార్/కేసముద్రం : కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికి పండ్ల అశోక్ శుక్రవారం నీలం దుర్గేష్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాదులోని గాంధీ భవన్లో పరికిపండ్ల అశోక్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముఖేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ బలో పేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి, మండల అధ్యక్షుడికి కాంగ్రెస్ ముఖ్య నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప సర్పంచ్ ఫోరం ఎన్నిక

## మండల అధ్యక్షుడిగా దండు లక్ష్మయ్య



అక్షరదర్బార్, పరకాల: నడికూడ మండలంలోని 9 గ్రామాల ఉప సర్పంచ్‌లు ఏకమై మండల ఉప సర్పంచ్ ఫోరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఫోరం అధ్యక్షుడిగా సర్వపూర్ గ్రామ ఉప సర్పంచ్ దండు లక్ష్మయ్యను ఏక గ్రీవంగా ఎన్నిక చేశారు. గ్రామాల అభివృద్ధి, ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఫోరం ఏర్పాటై ఉందని దండు లక్ష్మయ్య తెలిపారు. మండలంలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యేకు, అన్ని గ్రామాల ఉప సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, కమిటీ ప్రధాన కార్యదర్శిగా : పల్లె వెనకన్న (ధర్మారం), ఉపాధ్యక్షుడిగా యార ప్రవీణ్ (రామకృష్ణా పూర్), కోశాధికారిగా ఈర్ల లక్ష్మి (నార్లపూర్), కార్యదర్శిగా కనకాల వినయ్ (చౌటుపర్తి), సభ్యులుగా సిహెచ్ సురేందర్ రెడ్డి (రాయపర్తి), ముక్కెర రాజు (కౌకొండ), బోట్ల శ్యామల (ముస్త్యాలపెల్లి) ఎన్నికయ్యారు.




# చీరలు, దుప్పట్లు పంపిణీ

అక్షర దర్బార్, నూగూరు, వెంకటాపురం : నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని ఎదిర కాలనీ,బర్రెబొంద, అబ్బాయి గూడెం, ముకునూరు పాలెం, వెంగళరావుపేట,కర్రివాని గొప్ప, టేకుల బోరు గ్రామాల్లో నిరుపేద మహిళలకు ఉప్పేడు వీరాపురం పంచాయతీ సర్పంచి జెజ్జరి మానస ముఖ్యఅతి థిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెల ప్రశాంత్, సొసైటీ చర్ల ఏరియా నాయకులు సంఘ కాపరి పున్నం షోలో మాన్, టేకులబోరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయురాలు ప్రశాంతి, వార్డు మెంబర్ గడ్డం వివేక్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి

- భక్తులకు ఇబ్బందులు కలకుండా చూడాలి
- మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి



అక్షరదర్బార్, మేడారం: మేడారం జాతరను సమర్ధవం తంగా నిర్వహించాలని మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. ఈనెల 28 నుంచి 31 వరకు మేడారంలో సమ్మక్క సారలమ్మ మహా జాతర జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఐజి చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ అధికారులతో కలిసి మేడారం సందర్శించారు. అధికారుల సమీక్ష సమావేశంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్లకు ఒకసారి జరిగే మహా జాతరకు లక్షలాది మంది ప్రజలు తరలివస్తారని, అందుకనుగుణంగా పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించా రు. జాతరకు ఎంత సిబ్బంది అవసరమైతే అంత మందిని తీసుకోవాలని, ప్రజల కోసం ఏర్పాటు చేసే బందోబస్తుకు వెనకాడొద్దని అధికారులకు చెప్పారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితు ల్లోను ట్రాఫిక్ జామ్ కాకుండా తగిన చర్యలు చేపట్టా లని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చి వెళ్లే వాహనాల దారి మళ్లింపు విషయమై ముందస్తు ప్రణాళి కలు రచించాలని అన్నారు. సమావేశంలో రామగుం డం సీపీ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరిష్ పి, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్, అడి షనల్ ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

## –మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి




అక్షర దర్బార్, భూపాలపల్లి : కృష్ణా నదీ జలాల కేటా యింపుల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే ప్రజా ఉద్యమం చేపడతామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి హెచ్చరించారు. భూపాల పల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, కృష్ణా జలాల కేటాయింపులు, కృష్ణా నదిపై నిర్మించాల్సిన ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ అంశాలపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజా ఉద్యమానికి పిలుపు నిచ్చిన సందర్భంలో, సీఎం రేవంత్ రెడ్డి చర్చ పేరుతో చేసిన వ్యాఖ్యలు, వాడిన భాష అత్యంత దిగజారినవని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల వేళ పవర్‌పా యింట్ ప్రెజెంటేషన్ పేరుతో కేసీఆర్, హరీశ్ రావులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఒక ముఖ్యమంత్రికి తగిన ప్రవర్తన కాదన్నారు. గతంలో అనేక సందర్భాల్లో కేసీఆర్ గారి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని తమ పార్టీ సహనం పాటించిందని, కానీ నిన్న మాట్లాడిన భాషను తెలంగాణ ప్రజలే గమనించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం గోదావరి, కృష్ణా జలాలను వినియోగించి రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చాలనే సంకల్పంతో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులు చేపట్టారని గుర్తు చేశారు. కృష్ణా పరివాహక ప్రాంతం లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి మహబూబ్‌నగర్ వంటి కరువు జిల్లాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్లు గడిచినా ఒక్క ప్రాజెక్టును సమర్థం గా నడపలేకపోయిందని విమర్శించారు. అనుకోకుండా వచ్చిన ముఖ్యమంత్రి పదవిని ప్రజల సంక్షేమం కోసం వినియోగించుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. భాష మార్చుకోకపోతే చరిత్రలో చరిత్రహీనుడిగా మిగి లిపోతారని హెచ్చరించారు. కృష్ణా జలాలను సమర్థంగా వినియోగించి వరంగల్, ఆదిలాబాద్, నిజా మాబాద్, మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# పరకాల అయ్యప్ప ఆలయంలో ఘనంగా 14వ వార్షికోత్సవం

## మహా పడిపూజకు తరలివచ్చిన భక్తులు



అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయంలో 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలు, దీపాలతో అలంకరించగా పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ గురుస్వామి మాణిక్యం బాపురావు స్వామి ఆధ్వర్యంలో అర్చకులు కొలను పాక అఖిల్ శర్మ మహా పడిపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజలకు పరకాలతో పాటు పరిసర మండలాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి 'స్వామియే శరణమయ్యప్ప' నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాప కులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



# మృతిడు కుటుంబానికి ఆర్థికసాయం

అక్షర దర్బార్, మల్హర్: మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి సుమన్ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, సర్పంచ్ అజ్మీరా సారక్క శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు రాజేందర్, వార్డు సభ్యులు అజ్మీరా రాజు (పర్స్), అజ్మీరా రాజు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అజ్మీరా శంకర్, యూత్ అధ్యక్షుడు అడ్వాల రాజు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

## సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



అక్షర దర్బార్, చిట్యాల : పద్మశాలీలు పార్టీలకతీతంగా ఏకమై రాజకీయ పదవులను సాధించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్ గారి నాయకత్వంలో ఆవిష్క రించారు. కార్యక్రమానికి సర్పంచ్ తౌటం లక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, తెలంగాణ చేనేత ఐక్యవేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు, పద్మశాలి మండల అధ్యక్షుడు కట్కూరి నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పద్మశాలీల ఐక్యతతోనే సంఘ బలోపేతం సాధ్యమని, సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో చిట్యాల నాలుగో వార్డ్ సభ్యుడు తౌటం నవీన్, సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాసు, కోశాధికారి సామల రాజేందర్, కొక్కుల రాములు, సామల రమేష్, నాగుల రమేష్, చింతకింది దశరథం, కొండబత్తుల రాజేందర్, సామల ధనుంజయ, చిప్ప విశ్వనాథం, లకుమ్ చంద్రమౌళి, చింతకింది సుధాకర్, అంకం సదానందం, ఈగ మార్కండేయ పాల్గొన్నారు..

# మనసు ముక్కలైంది !

- కేసీఆర్ స్వయంగా పిలిచినా బీఆర్ఎస్ లోకి వెళ్లను
- పాలమూరు ప్యాకేజీని హరీష్ రావు అమ్ముకున్నారు..
- సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మ్యాచ్ ఫిక్సింగ్
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు




అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ విషయంలో నా మనసు మనసు ముక్కలైంది. ఇకపై ఆ పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదు. స్వయంగా గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ పిలిచినా నేను ఆ పార్టీలోకి వెళ్లను అని ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ శాసన మండలి లాంజ్‌లో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. తాను మొదటి నుంచి స్వతంత్రంగానే పని చేశానని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మాత్రమే కేసీఆర్ డైరెక్షన్‌లో పని చేశారని పేర్కొన్నారు. తాను తెలంగాణ జాగృతి జెండాతోనే ముందుకు సాగానని గుర్తు చేశారు. సెప్టెంబర్ 3వ తేదీనే తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని, అయితే నాలుగు నెలలు గడుస్తున్నా తన రాజీనామాను ఆమోదించలేదని కవిత తెలిపారు. ప్రస్తుతం కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, తన రాజీనామా ఆమోదించే ముందు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని చైర్మన్‌ను కోరుతానని చెప్పారు. హౌస్‌లో తన గళాన్ని వినిపించిన తర్వాతే రాజీనామాను ఆమోదింపజేసుకుంటానని వివరించారు. మాజీ మంత్రి హరీష్ రావుపై కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. పాలమూరు ప్యాకేజీని హరీష్ రావు అమ్ముకున్నారని ఆమె ఆరోపించారు. హరీష్ రావు గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఛాంబర్‌లో ఆయనతో ప్రత్యేకంగా మాట్లాడారని, వీరిద్దరి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం తండాలకు కనీసం ఒక్క కొత్త కరెంట్ పోల్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. కేసీఆర్‌ను ఉరి తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అనడం సరికాదని, పాలమూరుకు అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డిని రెండుసార్లు ఉరి తీయాలని ఆమె ఘాటుగా స్పందించారు. ప్రాజెక్టు సోర్స్ పాయింట్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చెబితే బాగుంటుందని కవిత సూచించారు.

# మావోయిస్టు అగ్రనేత బర్సే దేవా లొంగుబాటు

- సరాసరి డీజీపీ శివధర్ రెడ్డి ఎదుటకు నేత
- హిడ్మా స్వగ్రామమే దేవా స్వగ్రామం కూడా..
- రేపు పూర్తి వివరాలు వెల్లడించనున్న డీజీపీ



అక్షరదర్బార్, హైదరాబాద్ :మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ పార్టీలో అత్యంత కీలక నేతగా ఉన్న బర్సే దేవా శుక్రవారం తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవాతో పాటు మరో 15 మంది మావోయిస్టు సభ్యులు కూడా పోలీసులకు సరెండర్ అయ్యారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా బర్సే దేవా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో మరో అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ సాయుధ బలగాల వ్యవహారాలన్నీ దేవా పర్యవేక్షించేవారు. హిడ్మా, బర్సే దేవా ఇద్దరూ ఛత్తీస్‌గఢ్‌లోని ఒకే గ్రామానికి చెందిన వారని పోలీసులు గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరా చేయడంలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. బర్సే దేవా లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలను డీజీపీ శివధర్ రెడ్డి శనివారం మీడియా సమావేశంలో వెల్లడించనున్నారు. అత్యంత కీలకమైన ఈ లొంగుబాటు వివరాలను తెలుసుకోవడానికి మీడియా వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# పాత నేరస్థులపై నిఘా పెట్టండి

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: గతంలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగలపై నిఘా పెట్టాలని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సీసీఎస్ పోలీసులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన శుక్రవారం సిటీ క్రైమ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించిన అనంతరం సీపీ పాత నేరస్తుల ఫోటోలను, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చోరీ కేసుల్లో జైలుకెళ్లి తిరిగి విడుదలైన నిందితుల సమాచారం సేకరించాలని, ఇతర రాష్ట్రాల్లో చోరీ కేసుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేసారు. ఈ తనిఖీల్లో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, సీసీఎస్ ఇన్ స్పెక్టర్లు రాఘవేందర్, రామకృష్ణతో పాటు ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ కు శుభాకాంక్షలు



అక్షరదర్బార్, హనుమకొండ: వెలమ సహకార సంఘం ట్రై సిటీస్ అధ్యక్షుడు పిన్నింటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘం సభ్యులు శుక్రవారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నెమరుగొమ్ముల రవిని మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ గా ఎన్ రవి గురువారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. అదనపు కలెక్టర్ రవిని కలిసిన వారిలో వెంకటేశ్వర్ రావుతో పాటు వెలమ సహకార సంఘం ట్రై సిటీస్ సభ్యులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, వర్ధినేని రఘుపతి రావు, తక్కలపల్లి దుర్గారావు, పడిదల కిషన్ రావు, పిన్నింటి ప్రకాష్ రావు, అంకాల మురళీధర్ రావు, మార్నేని లక్ష్మణ్ రావు, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ నేత వీసం సురేందర్ రెడ్డి రామంచ ఐలయ్య, గరిగ రాజు, భారత్ తదితరులు ఉన్నారు.

# టీచర్ కందగట్ల గణేష్ కి విద్యారత్న అవార్డు



అక్షర దర్బార్ శాయంపేట : వెల్ది ఆదర్శ పాఠశాల ఆంగ్లోపాధ్యాయుడు పత్తిపాక గ్రామానికి చెందిన కందగట్ల గణేష్ కు విద్యారత్న అవార్డును ఉత్తరప్రదేశ్ లోని విజన్ వెల్నెస్ ఫౌండేషన్ వారు ప్రకటించారు.వెల్ది పాఠశాల హెచ్ఎం పాలకుర్తి శ్రీధర్ ఈ సందర్భంగా గణేష్ కు అవార్డును అందజేశారు. గణేష్ 30ఏళుగా ఆంగ్ల విద్యాబోధన చేస్తూ విద్యార్థులను ఎంతగానో తీర్చిదిద్దుతున్నారు. తన కెరీర్లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. తనకు ఎప్పుడు బాసటగా నిలుస్తున్న ప్రిన్సిపాల్ కు, తోటి ఉపాధ్యాయులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మాజీ సర్పంచ్ పగడాల మాతృమూర్తి మృతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర దర్బార్, మల్హర్: మల్హర్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పగడాల నారాయణ మాతృమూర్తి రాజవ్వ మృతి చెందారు. ఈ విషయంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం రుద్రారం గ్రామానికి చేరుకొని రాజవ్వ పార్థివ దేహంపై పూలమాల ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన పగడాల నారాయణ, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# తల్లిదండ్రుల వాట్సాప్ కు హాల్ టికెట్లు

## - తెలంగాణ ఇంటర్ బోర్డు వినూత్నమైన నిర్ణయం

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థుల ప్రయోజనం కోసం ఇంటర్ బోర్డు ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై విద్యార్థుల హాల్‌టికెట్లను వారి తల్లిదండ్రుల వాట్సాప్ నంబర్లకు నేరుగా పంపనున్నట్లు అధికారులు ప్రకటించారు. వచ్చే నెల ఫిబ్రవరి 25 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షలకు 45 రోజుల నుంచి రెండు నెలల ముందే హాల్‌టికెట్లను పంపాలని బోర్డు నిర్ణయించింది. ప్రస్తుతం మెజారిటీ తల్లిదండ్రుల వద్ద స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండటంతో ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త విధానం వల్ల హాల్‌టికెట్లలో పొరపాట్లు ఉంటే ముందే సరిదిద్దుకునే అవకాశం లభిస్తుంది. తల్లిదండ్రులు తమ పిల్లల హాల్‌టికెట్లలోని పేరు, ఫోటో, సంతకం వంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించవచ్చు. ఒకవేళ ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కు సమాచారం అందించి సరిచేయించుకోవాలని బోర్డు సూచించింది. పరీక్షల సమయంలో హాల్‌టికెట్లలోని తప్పుల వల్ల విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకే ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామా గురించి తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. సాంకేతికతను వాడుకుంటూ బోర్డు తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని భావిస్తున్నారు.

# కమ్మేసిన పొగమంచు!

**అక్షర దర్బార్, వెంకటాపూర్/శాయంపేట : వాతావరణంలో మార్పులతో పొగమంచు కమ్మేసింది. ఉదయం తొమ్మిది అయినా మంచు మాత్రం తొలగిపోలేదు. భానుడి జాడ కనిపించ లేదు. జనాలు అంతా బయటకు వచ్చారు, చూస్తే దట్టమైన పొగ మంచు రోడ్లను కమ్మేసాయి. వాహనదారులు రోడ్లు కనిపించక లైట్ల వెలుతురులో ప్రయాణించారు. వర్షం కురిసిందా అన్నట్లుగా చెట్లపై, పచ్చిక బైర్లపై మంచు బిందువులు మిలమిల మెరుస్తూ చూపరులను ఆకట్టుకున్నాయి. వేకువ జామున కనిపించిన ఈ దృశ్యాలను అక్షర దర్బార్ ప్రతినిధి క్లిక్ మనిపించారు.**






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

# మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915